విశాలాంధ్ర

శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లా

మంగళవారం 20, మే -2025 4 పేజీలు

పండగలా సర్వేపల్లి నియోజకవర్గం మహానాడు

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు:పండగలా సాగిన సర్వేపలి మహానాడు.నియోజకవర్గ నలుమూలల నుంచి భారీగా తరలివచ్చినతెలుగుదేశం పార్టీ నాయ కులు,కార్యకర్తలు, అభిమానులు. జనసంద్రంగా మారిన వెంకటాచలం మండలం చెముడుగుంటలోని శ్రిడ్స్ కళ్యాణమండపం ప్రాంగణంలో ఎన్టీఆర్ విగ్రహానికి నివాళులర్పించి మహానాడుకు శ్రీకారం చుట్టారు. సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, సోమిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన మహానాడుకు ముఖ్యఅతిథిగా హాజరైన రాష్ట్ర మంత్రిఆనం రామనారాయణ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే కొమ్మి లక్ష్మయ్య నాయుడు, పోలంరెడ్డి దినేష్ రెడ్డి, డాక్టర్ జెడ్. శివప్రసాద్, పెళ్లకూరు శ్రీనివాసులు రెడ్డి, చేజర్ల వెంకటేశ్వర్లు రెడ్డి, దావా పెంచలరావు, జెన్ని రమణయ్య తదితరులు పాల్గొన్నారు.

ప్రతి పథకాన్ని ప్రజలకు అందజేస్తాం : కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి

బలహీన వర్గాల అభివృద్ధి టీడీపీ అజెండా
ఒక సిద్ధాంతంతో రామారావు టీడీపీ స్థాపన
వైసీపీ అరాచకాలు తట్టుకోలేక టీడీపీలోకి వలసలు
ఐదేళ్లు వైసీపీ పాలన దోచుకోవడం, దాచుకోవడమే
కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి ఉద్ఘాటన
మినీ మహానాడుకు పోటెత్తిన తెలుగు తమ్ముళ్లు

విశాలాంధ్ర-కావలి : ప్రతి పథకాన్ని ప్రజలకు చేరువ చేస్తూ, బలహీన వర్గాల అభివృద్ధి కోసం ఒక అజెండాతో దివంగత మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారకరామారావు స్థాపించిన పార్టీ మన తెలుగుదేశం పార్టీ అని కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట క్రిష్ణా రెడ్డి అన్నారు. సోమవారం కావలి పట్టణంలోని దొడ్ల మనోహర్ రెడ్డి కల్యాణ మండపంలో మినీ మహానాడు కార్యక్రమం నిర్వ హించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కృష్ణారెడ్డి నాయకులతో కలిసి మహానాడులో ఏర్పాటు చేసిన ఎన్టీఆర్ విగ్రహానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఇటీవల కాలంలో మృతి చెందిన టీడీపీ కుటుంబ సభ్యులకు నివాళులు అర్పించి రెండు నిమిషాలు మౌనం పాటించారు. అనంతరం మండల టీడీపీ అధ్యక్షులు, నాయకులతో కలిసి పలు తీర్మానలకు ఆమోదం తెలిపారు. కావలి నియోజకవర్గంలో దామవరం విమానాశ్రయం, రామాయపట్నం పోర్టు, బీపీసీయల్ కంపెనీ ను నిర్మిస్తున్న ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడుకు ధన్యవాదాలు తెలుపు తున్నామన్నారు. అలాగే బిట్రగుంటలో వందే భారత్ సర్వీస్ సెంటర్, మల్టి మోడల్ లాజిస్టిక్ పార్క్, కేంద్రీయ విద్యాలయం కావాలని నాయకులు తీర్మానించారు. ఈ విషయం పై ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడుతో చర్చించి త్వరలోనే అన్నీ వచ్చేలా ఏర్పాటు చేస్తానన్నారు. కావలి రూలర్ మండలానికి, అల్లూరుకు సంబందించి రాజుపాలెం నుంచి రామాయపట్నం పోర్టు వరకు అల్లూరు బైపాస్ తో జువ్వలదిన్నె ఫిషింగా హార్బర్ మీదగా జాతీయ రహదారి 4 లైన్లతో నిర్మాణానికి తీర్మానం చేశారు. కావలి పట్టణ ట్రాఫిక్ నియంత్రణలో భాగంగా ఉదయగిరి రోడ్డు నుండి జాతీయ రహదారి వరకు పడమర వైపున బైపాస్ నిర్మాణానికి, కావలి పట్టణం తూర్పు, పడమరలను అనుసంధానం చేస్తూ రైల్వే అండర్ పాస్ లను నిర్మాణం చేయాలని, కావలి పట్టణంలో అడిషనల్ డిస్ట్రిక్ట్ జడ్జి కోర్టు నిర్మాణం కోరుతూ, మినీ స్టేడియం ఏర్పాటు చేయలవలసినదిగా, ప్రభుత్వ జూనియర్ కాలేజీ ఏర్పాటు చేయవలసినదిగా తీర్మానాలు చేశారు. అలాగే గెలిచిన వెంటనే తుమ్మలపెంట రోడ్డు, చల్లంచర్ల రోడ్డు, దగదర్తి మండలంలో పలు రోడ్లు నిర్మించారన్నారు.. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు..

జాప్యం లేకుండా అర్జీలను పరిష్కరించాలి :కలెక్టర్ ఆనంద్

విశాలాంధ్రబ్యూరో నెల్లూరు:ప్రజాసమస్యల పరిష్కార వేదికలో ప్రజలు అందించే అర్జీలకు భాద్యతతో జాప్యంలేకుండా సమాధానం అందించాలని జిల్లా కలెక్టర్ఆనంద్ అధికారులకు తెలిపారు.సోమవారం కలెక్టరేట్లోని తిక్కన ప్రాంగణంలో కలెక్టర్ ప్రజాసమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని నిర్వహించారు. కలెక్టర్తో పాటు జాయింట్ కలెక్టర్ కె.కార్తీక్, జిల్లా రెవెన్యూ అధికారి ఉదయభాస్కర్రావు, డిపివో శ్రీధర్రెడ్డి, జడ్పీ సిఇవో విద్యారమ ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వివిధ సమస్యలపై ప్రజలు అందించిన అర్జీలను జాప్యం లేకుండా వెంటనే పరిష్కరించేందుకు ఆయాశాఖల అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ప్రధానంగా భూసమస్యలు,ఇతర రెవెన్యూ అంశాలకు సంబంధించి అర్జీలు ఎక్కువగా వస్తున్నాయని వాటిని పరిష్కరించే దిశగా అధికారులు ప్రత్యేక శ్రద్ధపెట్టాలన్నారు. ప్రతి అర్జీని కూడా క్షుణ్ణంగా పరిశీలించి ప్రజలు సంతృప్తి చెందేలా నిర్దిష్ట గడువులోగా నాణ్యమైన పరిష్కారం చూపించాలని,పరిష్కరించలేని సమస్యను ఎందుకు పరిష్క రించలేకపోతున్నారో అర్జీదారులకు వివరించాలన్నారు. ప్రజాసమస్యల పరిష్కార వేదికకు 385 అర్జీలు:ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమానికి 385 అర్జీలను ప్రజలు అంద జేశారు. వీటిలో ఎక్కువగా రెవెన్యూశాఖకు సంబంధించి 170, మున్సిపల్శాఖకు సంబం ధించి 30, సర్వేకు 32, పంచాయతీరాజ్శాఖకు 23, పోలీసుశాఖకు 49, సివిల్ సప్లయిస్కు విభాగానికి సంబంధించి 17 అర్జీలు అందాయి. ఈ అర్జీలపై సానుకూలంగా స్పందించిన కలెక్టర్ నిర్దిష్ట గడువులోగా అర్జీలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లాస్థాయి అధికారులు పాల్గొన్నారు.

కూటమి ప్రభుత్వం ఎన్నికల హామీలు వెంటనే నెరవేర్చాలి : సిపిఐ

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు:కూటమి ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు నెరవేర్చాలని సీపీఐ ఆధ్వర్యంలో సోమవారం కలెక్టరేట్ వద్ద ధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగా సిపిఐ నగర సహాయ కార్యదర్శి సయ్యద్ సిరాజ్, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు షానవాజ్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఎన్నికల హామీలు సూపర్ సిక్స్లో భాగంగా గ్రామీణ ప్రాంతాల్లో మూడు సెంట్లు పట్టణ నగరవాసులకు రెండు సెంట్లు ఇస్తానన్నారు. అదేవిధంగా ఎన్నో నిర్మాణంకు ఐదు లక్షలు రూపాయలు ఇస్తానని చెప్పిన కూటమి ప్రభుత్వం ఇప్పటివరకు అర్హులకు ఎక్కడ భూములు ఇచ్చిన దాఖలాలు లేవన్నారు. అదేవిధంగా రేషన్ కార్డులు నిబంధనలు పెట్టకుండా గతి ప్రభుత్వం ఎలాగైతే అర్హులకు రేషన్ కార్డులు మంజూరు చేశారు. అదేవిధంగా రేషన్ కార్డులు ఇవ్వాలని డిమాండ్ చేశారు సూపర్ సిక్స్ అమలు చేసే వరకు దసలువారీగా పోరాటాలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి ముక్తియర్, సిపిఐ సీనియర్ నాయ కులు వి.రామరాజు, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు,యామల మధు , సుబ్బరాయుడు,మహిళా సంఘం నాయకురాలు శిరీష,లతా లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి సంక్షేమమే టీడీపీ లక్ష్యం : మినీ మహానాడులో ఎమ్మెల్యే కాకర్ల సురేష్

విశాలాంధ్ర-ఉదయగిరి :ఉదయగిరి నియోజకవర్గ అభివృద్ధి, సంక్షేమం, ధ్యేయంగా తీర్మానాలను నియోజకవర్గ మినీ మహానాడు లో ఆమోదించారు. సోమవారం వింజమూరు మండల కేంద్రం లోని ఎస్వీఎస్ కళ్యాణ మండపం లోమినీ మహానాడు జరిగింది ముందుగా టీడీపీ జెండాను ఆవిష్కరించారు. ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేశారు. టీడీపీ నాయకులు కార్యకర్తలు, వివిధ కారణాలతో, అసువులు బాసిన వారికి, పహల్గాంలో ఉగ్రవాదుల చేతుల్లో అమరులైన వారికి, పాకిస్తాన్ దాడిలో వీరమరణం పొందిన జవాన్లకు రెండు నిమిషాలు మౌనం పాటించారు. ఎమ్మెల్యే కాకర్ల సురేష్ ఆధ్వర్యంలో వింజమూరు మండల కన్వీనర్ గొంగటి రఘు నాథరెడ్డి అధ్యక్షతన ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా అన్ని వర్గాలకు సమతుల్యంగా సంక్షేమ పథకాలు, అన్ని శాఖల పరంగా అభివృద్ధి కార్యక్రమాలు జరిగే విధంగా, తీర్మానాలు చేశారు. పార్టీ విధివిధానాలు, తెలుగుదేశం పార్టీ స్థాపించడానికి గల కారణాలు, స్థాపించిన తర్వాత జరిగిన పురోగ అభివృద్ధి, సంక్షేమం, ఎదుర్కొన్న ఆటుపోట్లు, వైసీపీ ప్రభుత్వంలో జరిగిన నష్టం, టిడిపి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత పది నెలల కాలంలో చేసిన, అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు, పోలవరం, అమరావతి, పెట్టుబడులు, పారిశ్రామిక రంగ అభివృద్ధి, నియోజకవర్గంలోని జరుగుతున్న అభి వృద్ధి కార్యక్రమాలు, జరిగిన అభివృద్ధిపై, టిడిపి నేతలు ప్రసం గించారు. అనంతరం స్థానిక శాసనసభ్యులు కాకర్ల సురేష్ మాట్లా డుతూ తెలుగువారి ఆత్మగౌరవం కోసం టీడీపీ వ్యవస్థాపకులు రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు 1982 మార్చి 29వ తేదీన పార్టీని స్థాపించారన్నారు. ఆనాటి నుంచి నేటి వరకు ప్రజా సంక్షేమమే ధ్యేయంగా టిడిపి ప్రభుత్వాలు పనిచేశాయని తెలిపారు.కోటి సభ్యత్వాలు కలిగిన ఏకైక పార్టీ తెలుగుదేశం అన్నారు. ఉదయగిరి నియోజకవర్గంలో 97 వేల సభ్యత్వాలు 56 శాశ్వత సభ్యత్వాలు మనం సాధించిన ఘనత అని తెలియజేశారు.

175 నియోజకవర్గాల్లో మన నియోజకవర్గం 12వ స్థానంలో ఉందన్నారు. 143 పంచాయతీలలో గ్రామ కమిటీలను ఏర్పాటు చేసేందుకు తీవ్రంగా శ్రమిస్తున్నానని తెలిపారు. అన్ని వర్గాలకు సముచిత స్థానం కల్పిస్తున్నానన్నారు. సీఎం సహాయ నిధి ద్వారా ఇప్పటికే రెండు కోట్ల రూపాయలు విరివిరిగా బాధితులకు అంద జేశామన్నారు. రెవెన్యూ సమస్యల పరిష్కారం దిశగా అడుగులు వేస్తున్నామని నాలుగు సంవత్సరాలలో రెవిన్యూ సమస్యలు లేని నియోజకవర్గంగా తీర్చిదిద్దుతానన్నారు. ఘటిక సిద్దేశ్వరం, ఉదయ గిరి కోట, శ్రీరామలింగేశ్వర స్వామి, శ్రీ వెంగమాంబ పేరంటాలు దేవస్థానాలను కలుపుతూ టూరిజం కేంద్రంగా ఏర్పాటు చేయాల న్నారు. ఇచ్చిన మాటకు కట్టుబడి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్ర బాబు నాయుడు ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ యువ నాయకుడు మంత్రి నారా లోకేష్ ఆధ్వర్యంలో, పెన్షన్ దారులకు 4000 పిం ఛన్, ఇవ్వడం జరుగుతుందన్నారు. ఉద్యోగ అవకాశాల కోసం డీఎస్సీ ఏర్పాటు చేసిందన్నారు. మహిళలకు సంవత్సరానికి మూడు సిలిండర్లు అందజేస్తున్నామన్నారు. ముఖ్యంగా మహా నాడులో ప్రభుత్వ ఇంజనీరింగ్ కళాశాల, వెటర్నరీ కళాశాల, ఆయుర్వేద కళాశాల, ఎం ఎస్ సి పార్క్ ఏర్పాటు, సీతారాంపురం హై స్కూల్ నుండి హైవే వరకు డబుల్ రోడ్డు, ఉపాధి హామీ

అభివృద్ధి సంక్షేమమే టీడీపీ లక్ష్యం : మినీ మహానాడులో ఎమ్మెల్యే కాకర్ల సురేష్

(మొదటి పేజీ తరువాయి)

పథకాన్ని రైతులకు అనుసంధానం చేయుట, డ్రైనేజీ సమస్యలు పరిష్కరించుట, రైతు బజార్లు, రైతులకు సబ్సిడీ ద్వారా మందు పిచికారి డోన్లు అందజేయుట, సోమశిల హై లెవెల్ కెనాల్ పూర్తి చేసి రైతులకు సాగునీరు అందించడం 90 శాతం సబ్సిడీతో వ్యవసాయ పనిముట్లు అందజేయుట, బీసీ వసతి గృహాలకు నిధులు కేటాయించి వసతులు కల్పించుట, మైనార్టీ, ఎస్సీ సామాజిక వర్గాలకు పెద్దపీట వేస్తూ తీర్మానాలు చేశారు. మినీ మహానాడులో వైసీపీ నుండి తెలుగుదేశం పార్టీలోకి వరదల నాయకులు కార్యకర్తలు టిడిపి తీర్థం పుచ్చుకున్నారు. పార్టీ పరిశీలకులు వికాస్ హరికృష్ణ, జిల్లా కార్యదర్శి చేజర్ల వెంకటేశ్వర్ రెడ్డి, ఎమ్మెల్యే శ్రీ కాకర్ల సురేష్ వారందరికీ తెలుగుదేశం కండువాలు కప్పి సాదరంగా పార్టీలోనికి ఆహ్వానించారు. తెలుగుదేశం పార్టీలో చేరిన వారు ముఖ్యంగా జమ్మలపాలెం సర్పంచి బుర్రి శ్రీ వేణి వింజమూరు సర్పంచ్ నల్లగొండ సృజన వింజమూరు వైస్ ఎంపీపీ ఆనంగి రమణయ్య ఉదయగిరి మైనార్టీ నాయకులు సౌరుద్దీన్ సీతారాంపురంలోని కరుడుగట్టిన వైసిపి 15 కుటుంబాలు తెలుగుదేశంలో చేరారు.మాజీ ఎమ్మెల్యే కంభం విజయరామిరెడ్డి, జిల్లా తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి చేజర్ల వెంకటేశ్వర్ రెడ్డి, ఉదయగిరి తెలుగుదేశం పార్టీ పరిశీలకులు వికాస్ హరి కృష్ణ, జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ పొన్నుబోయిన చంచల బాబు యాదవ్, రాష్ట్ర కార్యదర్శి మన్నేటి వెంకటరెడ్డి, సీనియర్ నాయకులు కాకర్ల వెంకట్, పొలిటికల్ మేనేజర్ మాలేపాటి చైతన్య,రాష్ట్ర కార్యదర్శి ఎల్సి రమణారెడ్డి, రైతు కార్యనిర్వాహక కార్యదర్శి బొల్లినేని వెంకట రామారావు, బీసీ సెల్ అధికార ప్రతినిధి, గంజాం రాఘవేంద్ర, మైనార్టీ సెల్ ఉపాధ్యక్షులు షేక్ రియాజ్, టిడిపి టీఎన్ టి యు సి ఉపాధ్యక్షులు మోట్ల సత్యం వాణిజ్య విభాగ కార్యదర్శి, చంద్ర అబ్బయ్య నాయుడు, నెల్లూరు పార్లమెంట్ ఉపాధ్యక్షులు, వంటేరు జయచంద్రారెడ్డి, టిడిపి జిల్లా అధికార ప్రతినిధి యారవకృష్ణయ్య, జిల్లా కార్యనిర్వహక కార్యదర్శి చల్లా వెంకటేశ్వర్లు యాదవ్, రాష్ట్ర పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ మెట్టుకూరి చిరంజీవి రెడ్డి, జడ్పిటిసి సభ్యులు రావిళ్ళ నాగేంద్ర, మాజీ జడ్పిటిసి సభ్యులు పాముల సుబ్బరాయుడు, దామా మహేష్, చీదర్ల మల్లికార్జున, గువ్వాడ శ్రీనివాసులు, కలివేల జ్యోతి, జలదంకి మండలం ఎంపీపీ గోచిపాతల వెంకట రమణయ్య, కలిగిరి ఎంపీపీ మెట్టుకూరి శిరీష, వింజమూరు మండలం మాజీ ఎంపీపీ చల్లా భాగ్యలక్ష్మి, మాజీ ఎంపీపీ చీకుర్తి రవీంద్రబాబు, మాజీ ఎంపీపీ మద్దసాని వెంకటేశ్వర్లు, ఏపీ గిరిజన కార్పొరేషన్ డైరెక్టర్ ఆవుల అరుణ, జిల్లా టెలిఫోన్ అడ్వైజర్ కమిటీ డైరెక్టర్ తాటికొండ అనూష, గండిపాలెం ప్రాజెక్టు చైర్మన్ అడుసు మల్లి వెంకటసుబ్బయ్య, జిల్లా ఎస్సీ సెల్ ప్రెసిడెంట్ కాకి ప్రసాద్, జిల్లా క్రిస్టియన్ సెల్ అధ్యక్షులు ఓబులాపురం దేవ ప్రసన్న, మండల కన్వీనర్లు కప్ప ప్రభాకర్ రాజు, చింతనబోయిన బయన్న, పేలపూడి వెంకటరత్నం, చంద్ర మధుసూదన్ రావు, బిజ్జం వెంకటకృష్ణారెడ్డి, మావిళ్ళపల్లి ఓంకారం, పులిగుంట్ల మధుసూదన్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి చల్లా శ్రీనివాసులు యాదవ్, పట్టణ అధ్యక్షులు కోడూరు నాగిరెడ్డి, సీనియర్ నాయకులు, యన్నం రామచంద్రారెడ్డి, గూడా నర్సారెడ్డి, గణపం సుదర్శన్ రెడ్డి, వనిపెంట సుబ్బారెడ్డి, జూపల్లి రాజారావు, చేజర్ల భాస్కర్ రెడ్డి, గువ్వల కృష్ణారెడ్డి, గురజాల వెంకటరమణయ్య, షేక్ ఖాజావలి, ఉండేలా గురువారెడ్డి, బాల గురువారెడ్డి, జిఎంకే రాయుడు, ఎంపీటీసీ సభ్యులు, వనిపెంట హైమావతి, యాకసిరి భవాని,దేవన బోయిన మధు, నియోజకవర్గంలోని మాజీ ఎంపీటీసీలు సర్పంచులు క్లస్టర్ యూనిట్, బూతు, కన్వీనర్లు, ముఖ్య నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

పిజిఆర్ఎస్అర్జీల పరిష్కారంపై అభిప్రాయాలసేకరణ తప్పనిసరి : జిల్లా కలెక్టర్

విశాలాంధ్ర బ్యూరోనెల్లూరు: ప్రజాసమస్యల పరిష్కారవేదిక అర్జీల పరిష్కారంపై అర్జీదారుల నుంచి అభిప్రాయాలు తప్పనిసరిగా సేకరించాలని జిల్లా కలెక్టర్ ఒ. ఆనంద్ సంబంధిత అధికారులను ఆదేశించారు.సోమవారం సాయంత్రం కలెక్టరేట్‌లోని ఎస్ఆర్ శంకరన్ హాల్లో పిజిఆర్ఎస్ అర్జీలు, ఉపాధిహామీ, హౌసింగ్, పిఎం సూర్యఘర్ యోజన పథకం తదితర అంశాలపై సబ్‌కలెక్టరు, ఆర్డీవోలు, మున్సిపల్ కమిషనర్లు, ఎంపిడీవోలు, తహశీల్దార్లతో కలెక్టర్ వీడియో కాన్ఫరెన్సు నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పిజిఆర్ఎస్‌లో పరిష్కరించిన అర్జీలపై అర్జీదారులనుంచిసంబంధిత సచివాలయాలసిబ్బందిఅభిప్రాయాలు తెలుసుకుని రిపోర్టు అందించాలని,ఈవిషయమై ఎంపీడీవోలు ప్రత్యేకశ్రద్ధ పెట్టాలన్నారు. అలాగే అర్జీల ఆడిటింగ్‌ను కూడా పెండింగ్ లేకుండా పరిష్కరించాలని ఆర్డీవోలను ఆదేశించారు.పిజిఆర్ఎస్ అర్జీల్లో 60శాతం రెవెన్యూ సమస్యలపైనే వస్తున్నాయన్న కలెక్టర్, ప్రతిఅర్జీని క్షుణ్ణంగా పరిశీలించి పరిష్కరించాలన్నారు.ఎండార్సుమెంటుతో పాటు తగిన ఆధార పత్రాలను కూడా అప్‌లోడ్ చేయాలన్నారు. ఉపాధిహామీ పనుల వేగం పెంచాలని, ప్రతివారం కనీసం 70శాతం తగ్గకుండా పనులు జరిగేలా ఎంపిడివోలు, ఎపివోలు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. చాలా మండలాలు ఉపాధి పనులకల్పనలో ఇంకావెనుకబడి వున్నాయని, ఉపాధిపనుల్లో నిర్లక్ష్యం ప్రదర్శిస్తున్నఅధికారులపై చర్యలు తప్పవని హెచ్చరించారు. పేదల ఇళ్ల నిర్మాణాలను పూర్తి చేసేందుకు ప్రభుత్వం అదనపు ఆర్థిక సహాయాన్ని కూడా లబ్ధిదారులఖాతాలకు జమచేసిందని,దశలవారీగా నిర్మాణాల్లో వేగం పెంచి పూర్తి చేయాలన్నారు. ఇంజనీరింగ్ అసిస్టెంట్లు, వార్డు అమెనిటీస్ సెక్రటరీలు క్షేత్రస్థాయిలో పర్యటించి అదనపు సాయం జమ అయిన లబ్ధిదారులతో మాట్లాడి ఇళ్లను త్వరగా పూర్తి చేసుకునేలా ప్రోత్సహించాలన్నారు. పిఎం సూర్యఘర్ యోజన పథకం ఏర్పాటు చేసుకోవడంతో కలిగే లాభాలను పూర్తిస్థాయిలో ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. విద్యుత్ సబ్‌డివిజన్లవారీగా విద్యుత్‌శాఖ అధికారులు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలనిఆదేశించారు.ఆధార్‌కార్డులు లేని ఎస్‌టిలకు త్వరగా కార్డులు ఇప్పించేందుకు కృషిచేయాలని ఎంపిడివోలకు సూచించారు. ఈ వీడియో కాన్ఫరెన్సులో డిఆర్‌వో ఉదయభాస్కర్, జడ్పీ సీఈవో విద్యారమ,హౌసింగ్,డ్వామా పిడిలువేణుగోపాల్,గంగా భవాని, విద్యుత్‌శాఖ ఎస్ఈ విజయన్, సమగ్ర శిక్ష ఏపీసి వెంకట సుబ్బయ్య,ఐటిడిఎపివో మల్లికార్జునరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

జొన్నవాడలో వేడుకగా ధ్వజారోహణ

విశాలాంధ్ర బ్యూరోనెల్లూరు: బ్రహ్మోత్సవాల్లో భాగంగా జొన్నవాడ మల్లికార్జునస్వామి కామాక్షితాయి ఆలయంలో ఆదివారం ధ్వజారోహణ కార్యక్రమాన్ని కనుల పండువగా నిర్వహించారు. ఆలయ ప్రధానార్చకులు శివగంగాప్రసాద్ ఆధ్వర్యంలో విశేష పూజల అనంతరం ధ్వజస్తంభంపై సింహం, త్రిశూలం గుర్తులను ఏర్పాటు చేశారు. దేవతా స్వరూపంగా బలిముద్దలను(కొడిముద్దలు) నివేదించారు. మహిళలు పెద్ద సంఖ్యలో స్వీకరించారు. ఈవో వెంకట శ్రీనివాసులురెడ్డి, ఉత్సవ కమిటీ చైర్మన్ తిరుమూరు అశోక్‌రెడ్డి, మాజీ ట్రస్టీ శింగారెడ్డి లక్ష్మీనరసారెడ్డి, నందకుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఉత్సవ అధికారిగా విజయరాజు.. కర్నూలు జిల్లా ఉరుకుంద లక్ష్మీ నరసింహ ఈరన్నస్వామి దేవస్థానం ఉప కమిషనర్, ఈవో మేడేపల్లి విజయరాజు ఉత్సవ అధికారిగా ఇక్కడ నియమితులయ్యారు. ఆదివారం స్వామి, అమ్మవార్ల దర్శనం బాధ్యతలు స్వీకరించారు.

అభివృద్ధే లక్ష్యంగా టీడీపీ కృషి : మినీమహానాడులో ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు

విశాలాంధ్ర-కందుకూరు:కందుకూరు పట్టణంలోని తిరుమల కళ్యాణ మండపంలో సోమవారం సాయంత్రం కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు ఆధ్వర్యంలో కందుకూరు నియోజకవర్గం స్థాయిలో మినీ మహానాడు కార్యక్రమాన్ని పార్టీ నాయకులు కార్యకర్తలు సమక్షంలో ఘనంగా నిర్వహించారు..ముందుగా తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు స్వర్గీయ నందమూరి తారక రామారావు విగ్రహానికి శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు పార్టీ నాయకులు కార్యకర్తలతో కలిసి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. తెలుగుదేశం పార్టీలో వివిధ కారణాలతో చనిపోయిన పార్టీ నాయకులకు కార్యకర్తలకు ఎమ్మెల్యే నాగేశ్వరరావు పార్టీ నాయకులు, కార్యకర్తలు శ్రద్ధాంజలి ఘటించారు..ఇటీవల పహల్గాం ఉగ్రవాదులు దాడులలో చనిపోయిన వారికి, పాకిస్తాన్ తో జరిగిన యుద్ధంలో అమరవీరులైన సైనికులకు శ్రద్ధాంజలి ఘటించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ టిడిపి పార్టీ ఆవిర్భవించి 43 ఏళ్లు అయిందని, అందులో 23 సంవత్సరాలు అధికారంలో ఉన్నామంటే దాని వెనుక కార్యకర్తల కృషి మరువలేనిదని ఎమ్మెల్యే తెలిపారు.కందుకూరు నియోజకవర్గంలో తనను ఎమ్మెల్యేగా గెలిపించిన పార్టీ నాయకులకు, కార్యకర్తలకు ఎప్పటికీ రుణపడి ఉంటానని, కందుకూరు నియోజకవర్గ అభివృద్ధికి టీడీపీ అభివృద్ధి కృషి చేస్తానని అదేవిధంగా 2029 సంవత్సరంలో జరిగే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ జెండా ఎగరవేయటమే లక్ష్యంగా పనిచేస్తానని తెలిపారు. దేశంలో ఏ ప్రాంతీయ పార్టీకి లేని విధంగా కోటి సభ్యత్వాలతో రికార్డు సృష్టించామన్నారు. కార్యకర్తల సంక్షేమం కోసం టీడీపీ ఎప్పుడు కృషి చేస్తుందని, కార్యకర్తల కోసం ప్రమాద బీమా రెండు లక్షల నుంచి ఐదు లక్షల పెంచిన ఘనత నారా చంద్రబాబు నాయుడుకు దక్కుతుందని తెలిపారు. దేశానికి సంక్షేమాన్ని పరిచ యం చేసింది అన్న ఎన్టీఆర్ అన్నారు అదే దేశానికి అభివృద్ధి అంటే ఏంటో చూపించింది రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అని చెప్పారు తెలుగువారి ఆత్మగౌరవాన్ని ఢిల్లీకి తెలిసేలా చేసింది అన్న ఎన్టీఆర్ అయితే తెలుగువారిని ప్రపంచ పటంలో పెట్టింది పార్టీ అధినేత మన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు పేర్కొన్నారు. ముందుగా కందుకూరు నియోజకవర్గం లోని 7 ప్రధాన సమస్యలతో తీర్మానాలను ప్రతిపాదించారు. ఈ ప్రతిపాదించిన తీర్మానాలను కందుకూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఏకగ్రీవంగా ఆమోదించి ఈనెల 27 28 29 తేదీల్లో కడపలో జరిగే తెలుగుదేశం పార్టీ మహానాడులో తీర్మానాలను ప్రవేశపెట్టనున్నట్లు ఎమ్మెల్యే గారు తెలిపారు.

ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు మండల పార్టీ అధ్యక్షులు నార్నే రోశయ్య జనిగర్ల నాగరాజు, మాదాల లక్ష్మీనరసింహం, రాచగర్ల సుబ్బారావు,పట్టణమాజీ టిడిపిఅధ్యక్షులుకంద్రా మాల్యాద్రి, పిడికిడి వెంకటేశ్వర్లు, పార్టీ నాయకులు ఉప్పుటూరి శ్రీనివాసరావు ఉన్నం వీరాస్వామి, చదలవాడ కొండయ్య, షేక్ రఫీ, చిలకపాటి మధుబాబు, నాదెళ్ల వెంకట రమణయ్య, గొట్టిపాటి హరికృష్ణ, కూనం నరేంద్ర, వడ్డెళ్ళ రవిచంద్ర, ముచ్చు శ్రీనివాసరావు నియోజకవర్గ అనుబంధ సంఘాల అధ్యక్షులు, గ్రామ, వార్డు పార్టీ అధ్యక్షులు మహిళలు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

muthoot HOUSING FINANCE

ముత్తూట్ హౌసింగ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్

రిజిస్టర్ ఆఫీస్ : టిసి నం.14/2074-7, ముత్తూట్ సెంటర్, పున్నెన్‌రోడ్, తిరువనంతపురం-695 034,
కార్పొరేట్ ఆఫీస్ : 12/ఎ 01, 13వ అంతస్తు, పరిణీ క్రిసెంజో, ప్లాట్ నం.సి38 & సి39, బంద్రా కుర్లా కాంప్లెక్స్-జి బ్లాక్ (ఈస్ట్), ముంబై-400051, ఇ-మెయిల్ ఐడి: authorised.officer@muthoot.com

డిమాండ్ నోటీసు

సెక్యూరిటైజేషన్ అండ్ రీకనస్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 యొక్క సెక్షన్ 13(2) కింద

ఇందుమూలంగా ఈ కింద పేర్కొనబడిన రుణగ్రహీత(లు), సహ-రుణగ్రహీత(లు), హామీదారు(లు)లకు తెలియజేయునది ఏమనగా... సంబంధిత నోటీసులు జారీ చేసిన వ తేదీ నుంచి 60 రోజుల్లోగా తాజా పర్చిన వడ్డీ, వ్యయాలు మరియు ఖర్చులతో పాటు కంపెనీకి బకాయి పడ్డ మొత్తాలను చెల్లించవలసిందిగా ముత్తూట్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ ("ఎంహెచ్ఎఫ్‌సిఎల్") అధీకృత అధికారిగా ఈ దిగువ సంతకందారు సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రెస్ట్ యాక్ట్, 2002 కింద & సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 3తో చదువుకునే సెక్షన్ 13(12) కింద డిమాండ్ నోటీసులు జారీచేయడమైనది. మీకు ప్రత్యామ్నాయ సర్వీసుగా నోటీసు యొక్క ఈ ప్రచురణ. రుణం తిరిగి చెల్లించేందుకు ఎంహెచ్ఎఫ్‌సిఎల్‌కు రుణగ్రహీత(లు), సహ-రుణగ్రహీత(లు), హామీదారు(లు)ల ద్వారా ఈ కింద పేర్కొన్న ఆస్తి(లు) హామీగా పెట్టబడినవి.

వ. నం.	రుణగ్రహీత/సహ రుణగ్రహీత/ హామీదారు పేరు/రుణ ఖాతా సంఖ్య	ఎన్‌పీఏ తేదీ	డిమాండ్ నోటీసు తేదీ	బకాయి మొత్తం
1	లోన్ ఎక్కౌంట్ నెం. HFLPRONLR000005012157 1. దాసరి ప్రసాద్‌బాబు 2. దాసరి ఆదిలక్ష్మమ్మ	01 మే-2025	06-మే-2025	05-మే-2025 నాటికి రూ.7,75,580.24/- (ఏడు లక్షల డెబ్బైఐదు వేల ఐదువందల ఎనభై రూపాయల ఇరవైనాలుగు పైసలు మాత్రమే)
	హామీగా పెట్టిన ఆస్తి(లు)/స్థిర ఆస్తి(లు) వివరాలు: ఎస్‌పిఎస్ఆర్ నెల్లూరు జిల్లా, పొదలకూర్ ఎస్ఆర్‌ఓ. పరిధి, చేజర్ల మండలం, యనమదల గ్రామ పంచాయతీ, యనమదల మజారా యర్రబల్లి గ్రామం, అసెస్‌మెంట్ నంబర్ 148, డోర్ నంబర్ 1-148, సర్వే నం.151 నందు 6 అంకాణాలు లేదా 432 చదరపు అడుగుల నిర్మిత ప్రదేశంతో నిర్మాణంలో ఉన్న ఆర్‌సిసి పైకప్పు భవనంతో 30 అంకాణాలు లేదా 240 చదరపు గజాల విస్తీర్ణపు స్థలం యొక్క ఆస్తి మొత్తంగా. హద్దులు: తూర్పు: పెండెం నారాయణ ఇల్లు, దక్షిణం :: వెండిపల్లి పెంచలమ్మ ఇల్లు, పడమర: పెండం చంద్రమౌళి ఇల్లు, ఉత్తరం: సిమెంట్ రోడ్డు			
2	లోన్ ఎక్కౌంట్‌నెం.MHFLPRONLR000005006029 1. మోచర్ల సునీత 2. మోచర్ల ఆదిశేషయ్య	01 మే-2025	06-మే-2025	03-మే-2025 నాటికి రూ.16,40,630.00/- (పదహారు లక్షల నలభైవేల ఆరువందల ముప్పై రూపాయలు మాత్రమే)
	హామీగా పెట్టిన ఆస్తి(లు)/స్థిర ఆస్తి(లు) వివరాలు: ఎస్‌పిఎస్ఆర్ నెల్లూరు జిల్లా, నెల్లూరు మున్సిపల్ కార్పొరేషన్ ఏరియా, స్టోన్‌హౌస్‌పేట్ ఎస్ఆర్‌ఓ, పెద్ద చెరుకూరు గ్రామం, గవళ్లపాలెం ఏరియా, కుమ్మరి వీధి, అసెస్‌మెంట్ నం.1031097971, సర్వే నం. 47-ఎ, డోర్ నం.1బి-2-308 వద్ద.. 576 ఎస్ఎఫ్‌టి మరియు 576 ఎస్ఎఫ్‌టి నిర్మిత ప్రదేశంతో గ్రౌండ్ ఫ్లోర్ మరియు మొదటి అంతస్తు కలిగియున్న ఆర్‌సిసి పైకప్పు భవనంతో పాటు 8 అంకణముల 40 చదరపు అడుగులు లేదా 68.444 చదరపు గజాల విస్తీర్ణపు భూమి యొక్క ఆస్తి మొత్తంగా. హద్దులు: తూర్పు: పులికొండ చిరంజీవి, పులికొండ దాసయ్య ప్యాసేజ్ దారి, పడమర: రోడ్డు, ఉత్తరం: రోడ్డు, దక్షిణం: పులికొండ చిరంజీవి ఇంటి స్థలం.			
3	లోన్ ఎక్కౌంట్‌నెం.MHFLRESNLR000005003040 1. సయ్యద్ ఖాదర్‌బాషా 2. మహమ్మద్ సాల్మా సుల్తానా	01 మే-2025	06-మే-2025	05-మే-2025 నాటికి రూ.43,71,004.84/- (నలభై మూడు లక్షల డెబ్బై ఒక్కవేల నాలుగు రూపాయల ఎనభై నాలుగు పైసలు మాత్రమే)
	హామీగా పెట్టిన ఆస్తి(లు)/స్థిర ఆస్తి(లు) వివరాలు: ఎస్‌పిఎస్ఆర్ నెల్లూరు జిల్లా, నెల్లూరు మున్సిపల్ కార్పొరేషన్ , ఉమ్మారెడ్డి గుంట, నెల్లూరు ఎస్ఆర్‌ఓ, హెచ్.ఎస్.సి నం. 3311311207146, అసెస్‌మెంట్ నం.1031097971, బిట్-1 ప్లాట్ నం: 4, నెల్లూరు, సర్వే నం.2053-2, డోర్ నం.25/2/033 & 25-13-1143 (గోడపై) వద్ద 1296 ఎస్ఎఫ్‌టి మరియు 1296 ఎస్ఎఫ్‌టి నిర్మిత ప్రదేశంతో గ్రౌండ్ ఫ్లోర్ మరియు మొదటి అంతస్తు కలిగియున్న ఆర్‌సిసి పైకప్పు భవనంతో పాటు 20 అంకణముల లేదా 160 చదరపు గజాల విస్తీర్ణపు భూమి యొక్క ఆస్తి మొత్తంగా. హద్దులు: తూర్పు: వీరప్పరెడ్డి పెంచల నరసింహులు ఇల్లు, పడమర: రోడ్డు, ఉత్తరం: రోడ్డు, దక్షిణం: గొబ్బిళ్ల వెంకటేశ్వర్లు ఇల్లు.			

పైన పేర్కొన్న విధంగా రుణగ్రహీత, సహ-రుణగ్రహీత(లు) & హామీదారు(లు) ఎంహెచ్ఎఫ్‌సిఎల్‌కు బకాయి చెల్లించడంలో విఫలమైనట్లయితే పైన పేర్కొన్న హామీగా పెట్టిన ఆస్తిని స్వాధీనం చేసుకునే హక్కు ఎంహెచ్ఎఫ్‌సిఎల్ కలిగియున్నది. మొత్తంగా రుణగ్రహీతల నష్టాలు, ఖర్చు మరియు బాధ్యతలపై చట్ట ప్రకారం కంపెనీకి అందుబాటులో ఉన్న అటువంటి ఇతర చర్యలను తీసుకోబడతాయి. ఎంహెచ్ఎఫ్‌సిఎల్ ముందస్తు అంగీకారం లేకుండా పైన పేర్కొన్న హామీగా పెట్టిన ఆస్తి(లు)ని విక్రయం, లీజు ద్వారా లేదా మరో విధంగా బదలాయించడం నుంచి సర్ఫేసీ చట్టం సెక్షన్ (13) లోని నిబంధనల కింద రుణగ్రహీత(లు), సహ-రుణగ్రహీత(లు), & హామీదారు(లు)లను నిషేధించడమైనది.

ప్రదేశం: నెల్లూరు, తేదీ: 20 మే, 2025 సం/- అధీకృత అధికారి, ముత్తూట్ హౌసింగ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ తరఫున

ఘనంగా పుచ్చలపల్లి సుందరయ్య 40వ వర్ధంతి

విశాలాంధ్ర-కావలి :కావలి కసాయి వీధి శివరామ సుబ్బయ్య భవనం మీటింగ్ హాలులో అమర జీవి కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య 40వ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి టి. సుబ్బారామ శర్మ, ఆకుల రమణయ్య పూలమాలను వేసి ఘనంగా నివాళు లు అర్పించారు.అనంతరం పసుపులేటి పెంచలయ్య అధ్యక్షతన సమావేశం జరిగింది. పసుపులేటి పెంచలయ్య మాట్లాడుతూ పుచ్చలపల్లి సుందరయ్య లేకపోవడం వామపక్ష ఉద్యమానికి లోటని దక్షిణ భారత మార్క్సిస్టు పార్టీ నిర్మాత బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి ప్రజలు కార్మికుల సమస్యల పరిష్కారం కొరకు అలు పెరగని పోరాటాలు నడిపారని పార్లమెంటు సభ్యులుగా ఉండి పార్లమెంటులో ప్రజా ఉద్యమాల ద్వారా ప్రజా కార్మిక సమస్యల పై గలమెత్తే వాడని దేశ ప్రయోజనాల కొరకు ఎంతో కృషి చేశారన్నారు. ప్రజా కార్మిక సమస్యల పరిష్కారం కొరకు నిరంతరం పోరాటాలను కొనసాగించాలని ప్రస్తుతం ప్రమాదకరమైన విధానాలతో కేంద్రంలో పరిపాలిస్తున్న బిజెపి ప్రభుత్వానికి ప్రజా పోరాటాల ద్వారానే బుద్ధి చెప్పాలన్నారు. రాబోవు రోజులలో పెట్టుబడిదారులకు పెట్టుబడిదారీ ప్రభుత్వాలకు వ్యతిరేకంగా ప్రజలను ఐక్యం చేసి పోరాటాలు కొనసాగించాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సిపిఎం సీనియర్ నాయకులు ఎస్. వెంకయ్య, టి సుబ్బరామ శర్మ, పి. తిరుపాలు జన విజ్ఞాన వేదిక నాయకులు ఆకుల రమణయ్య, హరి నారపరెడ్డి, యూటీఫ్ నాయకులు బి. శ్రీదేవి, రిటైర్డ్ ఎంఈఓ కల్లయ్య గార్లు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు బి. కృష్ణయ్య సిఐటియు నాయకులు వై కృష్ణమోహన్ తో పాటు ప్రజాసంఘాల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

వృద్ధాశ్రమానికి సర్జికల్ బెడ్ వితరణ

విశాలాంధ్ర-కావలి : కావలి పట్టణం ముసునూరు నివాసులు కానిస్టేబుల్ కేశవరపు.ఏసురత్నం వారి తండ్రి విశ్రాంత ఆర్మీ ఉద్యోగి స్వర్గీయ కేశవరపు. కొండయ్య జ్ఞాపకార్థంగా ఏలూరు పాడులో ఉన్న ఆపద్బాంధవ మధు వృద్ధాశ్రమానికి సంయుక్త సేవా సంస్థ ద్వారా సర్జికల్ బెడ్ని అంద జేశారు.ఈ కార్యక్రమంలో దాత కానిస్టేబుల్ కేశవరపు.ఏసురత్నం , వారి తల్లి కేశవరపు. కోటిరత్నం ,సంయుక్త సేవా సంస్థ సీనియర్ సభ్యులు షేక్ ఖాధర్ బాషా , సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు సురేంద్ర, వృద్ధాశ్రమం నిర్వహుడు దామా.మధుసూదనరావు పాల్గొన్నారు.ఈ సందర్భంగా సంస్థ సీనియర్ సభ్యులు షేక్ ఖాధర్ బాషా మాట్లాడుతూ ఏలూరు పాడులో ఉన్నటువంటి మధు వృద్ధాశ్రమానికి సంయుక్త సేవా సంస్థ ద్వారా సర్జికల్ బెడ్ని అందజేసిన కేశవరపు ఏసురత్నం కి,వారి కుటుంబ సభ్యులకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తూ ఉన్నామని తెలిపారు. మధు వృద్ధాశ్రమంలో ఉంటున్న అనారోగ్య బాధితులకు ఈ మంచం ఎంతగానో ఉపయోగపడుతుందని తెలిపారు.

అనుమతులు లేని పాఠశాలపై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలి

పేరెంట్స్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ డిమాండ్

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు :నెల్లూరు జిల్లాలో అనుమతులు లేని ప్రీ ప్రైమరీ, ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాల ఏర్పాటు పై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలి, పాఠశాల విద్యాశాఖ అనుమతి పొందిన గుర్తింపు నంబర్ ప్రతి పాఠశాల బోర్డుపై ఉంచాలి. పాఠశాల విద్యాశాఖ అనుమతి పత్రాలు. ఫీజులు, భోధన బోధనేతర సిబ్బంది వివరాలు నోటీసు బోర్డు పై ఏర్పాటు కు చర్యలు తీసుకోవాలిఅనిపలు డిమాండ్లతో నెల్లూరు జిల్లా కలెక్టర్కి ది పేరెంట్స్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ విద్యార్థి తలిదండ్రులు వినతి పత్రం సమర్పించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు శిఖరం నరహరి, జిల్లా కార్యదర్శి ఉడుత రాజశేఖర్ యాదవ్. రాష్ట్ర ఉపాధ్యక్షులు పి.లీలామోహన్, ఎస్ మస్తాన్.తదితరులు పాల్గొన్నారు. అనంతరం పాఠశాల విద్య శాఖ కమిషనర్ కి,ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ చైర్మన్కి, జాతీయ బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ చైర్మన్ కి ఫిర్యాదు చేయడం జరిగింది.నెల్లూరు జిల్లాలోని పాఠశాలల లో ఆంధ్రప్రదేశ్ విద్యా చట్టం, 1982 (సెక్షన్లు 20, 21), ఆంధ్రప్రదేశ్ విద్యా సంస్థల నియమాలు, 1993 (నియమాలు 3, 4, 10), ఆర్టీఈ చట్టం, 2009 (సెక్షన్లు 18, 19) జాతీయ విధానం, 2013, పాఠశాల లలో కమిషన్ ఫర్ ప్రొటెక్షన్ ఆఫ్ చైల్డ్ రైట్స్ యాక్ట్, 1979 చట్టాలను అమలు చేయాలని కోరుతున్నాము. నెల్లూరు జిల్లా లో పాఠశాల విద్యాశాఖ అనుమతులు లేకుండా నిర్వహిస్తున్నా ప్రైవేట్ ప్రీ-స్కూల్స్ మాంటిస్సోరీలు,ఫ్రాంచైజీలు శాటిలైట్ ఫౌండేషనల్ స్కూల్ ,ఫౌండేషన్ స్కూల్, ప్రాథమిక ప్రాథమిక పాఠశాలలు, ప్రాథమికొన్నత, ఉన్నత పాఠశాలలు విచారణ జరిపి యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలి. పాఠశాల విద్యాశాఖ నుండి అనుమతి గుర్తింపు నెంబర్ పొందిన ప్రతి పాఠశాల బోర్డు పై ఉంచాలి పాఠశాల నోటిసు బోర్డు పై పాఠశాల గుర్తింపు పత్రాలు ఉంచేలా చర్యలు తీసుకోవాలి. పాఠశాలలో నోటీసు బోర్డు ఏర్పాటు చేయాలి అందులో ఉపాధ్యాయులు అర్హతలు, ఫీజుల వివరాలు. పిల్లల భద్రతా సంబంధించిన సమాచారం.స్కూల్ మేనేజ్మెంట్ కమిటీ వివరాలు,ఫిర్యాదు చేయవలసిన విద్యాశాఖ అధికారుల ఇతర ప్రభుత్వ అధికారుల ఫోన్ నెంబర్లు ఉంచేలా చర్యలు తీసుకోవాలి.పాఠశాల విద్యాశాఖ అనుమతులు లేకుండా నెల్లూరు జిల్లాలో పలు పాఠశాలలు ఏర్పాటు , నిర్వహణ పై సమగ్ర విచారణ జరపాలని తగు చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నాము.అన్నాది పేరెంట్స్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులుశిఖరం నరహరి తెలిపారు.

రీ సర్వేను సద్వినియోగం చేసుకోండి:తాహశిల్దార్ సుబ్బయ్య

విశాలాంధ్ర -మనుబోలు :మనుబోలులో రెండో విడత రీ సర్వే జరుగుతోందని రైతులు సద్వినియోగం చేసుకోవాలని తాహసిల్దార్ సిహెచ్. సుబ్బయ్య పేర్కొన్నారు. సోమవారం ఆయన తన కార్యాలయంలో గ్రీవెన్స్ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ మండల కేంద్రమైన మనుబోలులో రెండో విడత రీ సర్వే జరుగుతోందని రెవెన్యూ సిబ్బంది పది టీములుగా ఏర్పడి రీ సర్వే చేస్తున్నారని రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అదేవిధంగా సచివాలయాల్లో రేషన్ కార్డు కావాల్సిన వారు దరఖాస్తు చేసుకోవాలని కోరారు. నీటి పన్ను బకాయిలను సైట్ సచివాలయాల్లో ఓపెన్ అయిందని నీటి పన్ను బకాయిలు చెల్లించి ప్రభుత్వానికి సహకరించాలని కోరారు. అదే విధంగా ఇళ్ల స్థలాలు కావాల్సిన వారు దరఖాస్తు చేసుకుంటే ప్రభుత్వ భూమిని గుర్తించి వారికి ఇల్ల స్థలాలు మంజూరు చేయడం జరుగుతుందని తెలిపారు. ముఖ్యంగా జీవో నెంబర్ 30 ప్రకారం ప్రభుత్వ స్థలాల్లో ఇల్లుక ట్టుకొని ఉంటే వారు సచివాలయాల్లో దరఖాస్తు చేసుకుంటే వాటికి రెగ్యులరైజ్ చేసి సరైన హక్కులు లబ్ధిదారులకు కలిగించడం జరుగుతుందని తెలిపారు. గ్రీవెన్స్ తో వచ్చిన అర్జీలను పరిశీలించి ఆయా శాఖల అధికారుల ద్వారా 15 రోజుల్లోపు పరిష్కారం చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ జలజాక్షి, పిఓపి ఆదినారాయణ హౌసింగ్ ఏఈ శరత్ కుమార్, ఏపీవో రాజమ్మ, ఎపిఎం వనజాక్షి, అంగన్వాడి సూపర్వైజర్ పద్మజ వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

ఘనంగా సుందరయ్య 40వ వర్ధంతి

విశాలాంధ్ర -మనుబోలు: దక్షిణ భారత కమ్యూనిస్టు ఉద్యమ నిర్మాత పేదల పెన్నిధి కామ్రేడ్ పచ్చలపల్లి సుందరయ్య 40వ వర్ధంతి వేడుకలు సోమవారం మనుబోలులో ఘనంగా నిర్వహించారు. ముందుగా సుందరయ్య చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిం చారు. ఈ సందర్భంగా సిపిఎం నాయకులు దేవదానం మాట్లాడుతూ సుందరయ్య భూస్వామ్య కుటుంబంలో జన్మించి తన ఆస్తిని పేదల కోసం ఇచ్చి పిల్లలు పుడితే స్వార్థం వస్తుందని భావించి తన పిల్లలు లేకుండా తన పార్టీ కార్యకర్తలే బిడ్డలుగా భావించి చివరి వరకు నిలిచారు. ఈ రోజుల్లో పార్లమెంటుకు ప్రతిపక్ష నేతగా ఉండి సైకిల్ పై పార్లమెంటుకు వెళ్లిన వ్యక్తి సుందరయ్య అన్నారు.వారి ఆశయ సాధన కోసం అందరం పనిచేయాలన్నారు.

మినీ మహానాడుకు మండల నేతలు

విశాలాంధ్ర-ముత్తుకూరు :ఈనెల 27 నుండి కడప జిల్లాలో జరిగే టీడీపీ మహానాడుకు ముందుగా ఆయా నియోజకవర్గాల్లో జరిగే మినీ మహానాడుకు సర్వేపల్లి నియోజకవర్గంలోని చెముడుగుంట వద్ద ఉన్న ఫ్రిడ్జ్ ఫంక్షన్ హాల్లో జరిగే మినీ మహానాడుకు మండల పార్టీ అధ్యక్షులు నీలం మల్లికార్జున యాదవ్ నాయకులు కార్యకర్తలు భారీగా తరలి వెళ్లారు. మండలంలోని ఐదు సాగునీటి సంఘాల అధ్యక్షులు మునుకూరు మురళీధర్ రెడ్డి, ఆలూరు విష్ణువర్ధన్ రావు, పార్లపల్లి శ్రీనివాస్ రెడ్డి, ముసునూరు రామ్మోహన్ రెడ్డి, పిడత పోలూరు సాగునీటి సంఘం అధ్యక్షులతో ఆయా నాయకుల పరిధిలోని గ్రామాల నుండి మినీ మహానాడుకు భారీగా పార్టీ నేతలు కార్యకర్తలు చేరుకున్నారు. ఈ మినీ మహానాడుకు నూతన అధ్యక్షులుగా ఎన్నికైన నేల మల్లికార్జున యాదవ్ ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులు భారీగా మండల నుండి హాజరయ్యారు. పంటపాలెం నుండి మాజీ మండల అధ్యక్షులు పల్లం రెడ్డి రామ్మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో పార్టీ నాయకులు కార్యకర్తలు హాజరయ్యారు. నాయకులుఈదురు రామ్మోహన్ రెడ్డి, అక్కయ్య గారి ఏడుకొండలు, బులిగర్ల శ్రీనివాసులు, కొత్తపల్లి రమేష్ కుమార్, తాళ్లపూడి నుండి శ్రీనివాసులు రెడ్డి ఆధ్వర్యంలో, పల్లికొండ సీనయ్య, దమ్మాయిపాలెం నర్సారెడ్డి, విక్రమ్ రెడ్డి, పేర్నాటి రామ్మోహన్ రెడ్డి, శోభన్, కాంతారావు, మండలంలోని వివిధ పంచాయతీల నాయకులు కార్యకర్తలు భారీగా వాహనాలలో మినీ మహానాడుకు హాజరయ్యారు.

నూతన దంపతులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే

విశాలాంధ్ర-బిట్రగుంట: చెన్నా రాయుని పాలెం గ్రామపంచాయతీ, పాతపాలెంలో సోమవారం నూతనంగా జతపరచ బడినఎల్లంగారి తాతయ్య లక్ష్మమ్మల కుమారుడు శివశంకర్ దంపతులకు కావలి శాసన సభ్యుడు దగుమాటి వెంకటకృష్ణారెడ్డి స్వయంగాశుభాకాంక్షలు తెలిపాడు. గ్రామస్తులతో కలిసి గ్రామంలోని పలుసమస్యలపై ముచ్చటించారు. వేట విరామం సమయంలో మత్స్యకారుల జీవనస్థితిగతులను అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో ఆయనవెంట మండలతెలుగుదేశంనాయకులు మాలేపాటి నాగేశ్వరరావు,అన్నంగి ఆదిశేషయ్య,నాయుడు రాంప్రసాద్, బడుగు వెంకయ్య, ప్రళయకావేరి ప్రార్థనరావు పలువురు మత్స్యకార నాయకులు తదితరులు ఉన్నారు.

విడవలూరులో పుచ్చలపల్లి సుందరయ్య వర్ధంతి

విశాలాంధ్ర-విడవలూరు : అంతర్జాతీయ కమ్యూనిస్టు ఉద్యమ నాయకుడు పుచ్చపల్లి సుందరయ్య 40వ వర్ధంతి ని సోమవారం విడవలూరులో ఘనంగా నిర్వహించారు తొలుత సుందరయ్య చిత్రపటానికి జిల్లా కవులు రైతు సంఘం కార్యదర్శి తుళ్లూరు గోపాల్ పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సుందరయ్య విడవలూరు మండలంలోనిపాడు గ్రామంలో జన్మించి గ్రామస్థాయి నుంచి అంతర్జాతీయ స్థాయికి ఎదిగిన కమ్యూనిస్టు నేతన్నారు. ఉద్యమ నిర్మాతగా ఆయన చరిత్ర నిలిచిపోయారు.

షినింగ్ స్టార్స్ అవార్డుల పురస్కారానికి చుండి ఆదర్శ పాఠశాల విద్యార్థుల ఎంపిక

విశాలాంధ్ర-వలేటివారిపాలెం :పదవ తరగతి పరీక్షలలో అత్యంత ప్రతిభ చూపిన వలేటివారిపాలెం మండలంలోని చుండి ఆదర్శ పాఠశాల విద్యార్థులకు రాష్ట్ర ప్రభుత్వం మంగళవారం విజయవాడలో

అత్యంత ప్రతిష్టాత్మకంగా రాష్ట్ర ముఖ్యమంత్రి చేతుల మీదుగా జరగనున్న "షినింగ్ స్టార్స్ అవార్డుల పురస్కారానికి చుండి ఆదర్శ పాఠశాల విద్యార్థులు బోడా నవ్య శ్రీ 592/600,పెగడా రాకేష్ 591/600, మీసాల మనోజ్ఞ 591/600, వీరమాసు జయసంహిత 591/600, చెరువుపల్లి హుతివక సాయి కోటి 591/600 ఈ అవార్డుల అందుకుంటున్నట్లు చుండి ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్ పడమటి శ్రీవేంకటేశ్వర్ సోమవారం ఒక ప్రకటన ద్వారా తెలియజేశారు. ఈ సందర్భంగా అవార్డు పురస్కారం అందుకుంటున్న విద్యార్థులందరికీ మా పాఠశాల తరుపున శుభాకాంక్షలు తెలియజేశారు.

ప్రభుత్వ వైద్యశాలలో వైద్యుల నిర్లక్ష్యంతో సునీత మృతి

విశాలాంధ్ర-కావలి : శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా కావలి పట్టణంలో ప్రభుత్వ వైద్యశాలలో వైద్యుల నిర్లక్ష్యంతో మద్దురపాడు గ్రామానికి చెందిన రావి నూతల సునీత, (34) మృతి చెందారు. సోమవారం చిన్న ఆపరేషన్ చేయించుకునేందుకు సునీత వచ్చింది. ఆపరేషన్ చేసిన గంట సమయానికి ఆమె స్పృహ కోల్పోయింది. వైద్యులు పరీక్షించగా మృతి చెందినట్లు నిర్ధారించారు. వైద్యుల నిర్లక్ష్యంతో మృతి చెందారని బంధువులు ఆందోళన వ్యక్తం చేశారు.

అమ్మవారిని దర్శించుకున్న కావలి ఎమ్మెల్యే

విశాలాంధ్ర-కావలి :కావలి రూరల్ మండలం తాళ్ల పాలెం పంచాయతీ రామ చంద్రాపురం గ్రామంలో నూతనంగా విగ్రహ ప్రతిష్ట చేసిన శ్రీ రాజరాజేశ్వరి చంద్రమౌళీశ్వర స్వామి వారిని కావలి ఎమ్మెల్యే కావ్య క్రిష్ణారెడ్డి సోమవారం దర్శించుకున్నారు. ఆలయానికి విచ్చేసిన ఎమ్మెల్యేకు స్థానిక నాయకులు, ఆలయ కమిటీ సభ్యులు ఘన స్వాగతం పలికారు. కావలి నియోజకవర్గ ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని ఎమ్మెల్యే కోరుకున్నారు.

మినీ మహానాడుకు తరలిన టిడిపి నేతలు

విశాలాంధ్ర-మనుబోలు: మనుబోలు మండలం అక్కంపేట టిడిపి నాయకులు అమీర్ భాష, కోదండ రామిరెడ్డి ఆధ్వర్యంలో వెంకటాచలం మండలం చెముడు గుంటలో నిర్వహిస్తున్న మినీ మహానాడుకు 24 మందిని తరలించారు. టిడిపి జిందాబాద్, సోమిరెడ్డి నాయకత్వం వర్ధిల్లాలి అంటూ నినాదాలు చేస్తూ బయలుదేరారు. పార్టీ ప్రతి కార్యక్రమాన్ని మైనార్టీ నేత అమీర్ భాష ఆధ్వర్యంలో తమకంటూ ప్రత్యేక స్థానం సంపదించుకున్నారు. అదేవిధంగా నీటి సంఘం అధ్యక్షులు కోదండ రామిరెడ్డి ఆయనకు సహకరిస్తూ వస్తున్నారు. ఈ కార్యక్రమంలో ఆంజనేయులు, వేణు తదితర టిడిపి కార్యకర్తలు ఉన్నారు.

బోగోలులో"పుచ్చలపల్లికి "ఘననివాళి

విశాలాంధ్ర-బిట్రగుంట:బోగోలు మండలం విశ్వనాథరావుపేటలోని కే.ఎల్ నరసింహం భవనంలో సోమవారం పుచ్చలపల్లి సుందరయ్య 40వ వర్ధంతి సందర్భంగా సిపిఎం నేతలు ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు తుమ్మలవెంకయ్య,చల్లనరహరి, పొట్లూరు శ్రీనివాసులు, అన్వర్ భాష,బాదుల్లా,నూరుద్దీన్ తదితరులుపాల్గొన్నారు.

సోషలిస్టు నేత పాపిరెడ్డి పలువురికి ఆదర్శప్రాయుడు :సామాజికవేత్త మాలకొండారెడ్డి

విశాలాంధ్ర -జలదంకి : రాష్ట్ర సోషలిస్ట్ పార్టీ కన్వీనర్ మోదుగుల పాపిరెడ్డి ఆదివారం మరణించడం సమాజానికి తీరని లోటని సామాజికవేత్త మాలకొండారెడ్డి అన్నారు. పాపిరెడ్డి మరణానికి సంతాపం వ్యక్తం చేశారు. మోదుగుల పాపిరెడ్డి అలహాబాద్ యూనివర్సిటీలో న్యాయ శాస్త్రాన్ని అభ్యసించి గుంటూరు జిల్లా తుళ్లూరు మండలం పెద్ద పరిమి గ్రామంలో జన్మించి సోషలిస్టు ఉద్యమంలో చేరి లోక్ నాయక్ జయప్రకాష్ నారాయణ, జార్జ్ ఫెర్నాండైజ్, మధు లిమాయి లాంటి వారితో కలసి సోషలిస్ట్ సమాజం కోసం నిరంతరం కృషి చేసిన మహనీయుడన్నారు. జీవితాంతం అసమానతలు లేని సమాజం కొరకు, పీడనలేని సమాజం కొరకు కృషి చేసి సోషలిస్టు ఉద్యమానికి ఆంధ్ర రాష్ట్రంలో గౌరవాన్ని తెఛారని తెలిపారు. ఎమర్జెన్సీలో మోదుగుల పాపిరెడ్డిని జైలుకు పంపడం జరిగిందన్నారు. మోదుగలను రాజకీయ పార్టీ లు ఆదర్శంగా తీసుకుని రాజకీయ వ్యవస్థకు విలువ తీసుకురావాలని కోరారు.

నిరుపేద డిఎస్సి అభ్యర్థిని అక్కున చేర్చుకున్నసేవాసదన్ సంస్థ

విశాలాంధ్ర-కందుకూరు: ప్రకాశంజిల్లా త్రిపురాంతకం మండలం, శ్రీనివాసనగర్ గ్రామంలో నిరు పేద కుటుంబానికి చెందిన డి ఎస్ సి అభ్యర్థి బద్వేటి ఏడుకొండలు కు ఉపాధ్యాయ ఉద్యోగ సాధన నిమిత్తం ఖర్చులు పెట్టుకోవడం కష్టంగా ఉంది. చదువుల వసతి కోసం డబ్బులు లేక ఇబ్బంది పడుతున్న సందర్భంలో ప్రతినెలా సాయం చేస్తున్న కందుకూరు సేవా సదన్ సంస్థ నిర్వాహకులు నాగిశెట్టి మాల్యాద్రిని సంప్రదించారు.వెంటనే 2018 డిఎస్సి సేవా సదన్ దయా హృదయ మూర్తులు సహకారంతో రూ.6000 పంపించారు. ఈ సేవా సదన్ లో ఉన్న ప్రతిఒక్కరికి బి. ఏడుకొండలు పేరు పేరున కృతజ్ఞతలు తెలియజేశారు.నాకు జాబ్ వస్తే ఇదే సదన్‌లో మీతోపాటు నావంతుగా సహాయం చేస్తానని ఏడుకొండలు చెప్పారు. ఈ కార్యక్రమంలో క్రియాశీలక వ్యక్తులుగా వాన అప్పలనాయుడు, నగరికంటి అనూష, చిత్తూరు జిల్లా అధ్యక్షులు కోనేవాళ్ళు జనార్ధన్, పంపన శ్రీనివాస్, విమల కర్నూల్ జిల్లా అధ్యక్షులు గడ్డం ప్రవీణ్ కుమార్, గొల్లె లక్ష్మీ నారాయణ, చిట్యాల ఆదిలక్ష్మి, సూర్య దేవర లావణ్య, చుట్టా సుజాత, కడప జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ మహబూబ్ బాషా,బండ్ల మంగారావు, తెంబూరు కృష్ణవేణి, నూనె ప్రమీలదేవి, చోడి వెంకటరాణి, మదానాల పద్మ, కఠారి శిరీష, దుగ్గి అక్కలక్ష్మి, తూర్పు గోదావరి అధ్యక్షులు కస్తూరి ఆంజనేయులు, శ్రీకాకుళం అధ్యక్షులు తులుగు ప్రసాద్, కోవెల కొండ సంతోష్ కుమార్ ఉన్నారు. ప్రతినెలా రాష్ట్రంలో చేసే సేవకు సేవాసదన్‌లో పాల్గొనే ప్రతి మిత్రునికి రాష్ట్రఅధ్యక్షులు,సేవాసదన్ వ్యవస్థాపకులు నాగిశెట్టిమాల్యాద్రి ధన్యవాదాలు తెలియజేశారు.

సుష్మతకు న్యాయం జరిగేంత వరకు పోరాటం : ఏపీ మహిళా సమాఖ్య

విశాలాంధ్ర-కందుకూరు:కందుకూరు మండలంలోని శ్రీరంగరాజపురం గ్రామానికి చెందిన సుస్మిత అనే మహిళపై ఆమె భర్త, బావ అత్త ను కలిసి ఆమె పై దాడి చేయడం జరిగిందని ఆమెకి న్యాయం జరిగేంత వరకు మేము పోరాటం సాగిస్తామని ఏపీ మహిళా సమాఖ్య అధ్యక్షరాలు మెండ శైలజ తెలిపారు. పట్టణంలోని ఏరియా వైద్యశాలలో చికిత్స పొందుతున్న సుష్మతను సోమవారం ఏపీ మహిళా సమాఖ్య నాయకులు పరామర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భార్య భర్తల విషయంలో మరో వ్యక్తి కలగజేసుకొని దాడి చేయటం సరైనది కాదని, ఆ విషయమై సుస్మిత తల్లిదండ్రులు పోలీస్ స్టేషన్లో పోలీసులు ఆశ్రయించగా వారికి న్యాయం జరగలేదని, దాడి చేసిన వ్యక్తిపై ఎంతవరకు చర్యలు తీసుకోకపోవడం పలు అనుమానాలకు దారి తీస్తున్నాయని వారు అన్నారు. ఒకపక్క రాష్ట్ర ప్రభుత్వం మహిళలపై ఏ చిన్నపాటి దాడులు జరిగిన వెంటనే చర్యలు తీసుకోవాలని చెబుతున్నారని కానీ వాస్తవానికి ఎక్కడ మహిళలకు న్యాయం జరిగిన సందర్భాలు కనిపించడం లేదని ఈ సందర్భంగా వారు తెలిపారు. సుస్మిత పై దాడి చేసిన వ్యక్తి పై కఠినంగా చర్యలు తీసుకునేంతవరకు సుస్మితకు మేము తోడుగా ఉంటామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపీ మహిళా సమాఖ్య కార్యదర్శి ఒలేటి కల్పన, కోశాధికారి , కారంశెట్టి ఇంద్రజ తదితరులు ఉన్నారు.

అల్లిపురం టీట్కో ఇళ్ల సమస్యలపై కలెక్టర్‌కు వినతి -గిరిజన సంక్షేమ సంఘం

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు:అల్లిపురంటీట్కో ఇళ్ల వద్ద ఉండేటువంటి సమస్యలపై జిల్లా కలెక్టర్ కుపలు సమస్యలపై వినతి పత్రం సమర్పించారు. మంగళ దిబ్బ ప్రాంతంలోని గిరిజనులు కు కరెంటు మీటర్లు కావాలని గత కొన్ని నెలలుగా ఆన్లైన్లో అప్లై చేసుకుని ఉన్న ఇప్పటివరకు కరెంటు మీటర్లు ఎందుకు ఇవ్వలేదని వారు వాపోయారు. అలానే అల్లిపురం టెట్కో సముదాయంలో లబ్ధిదారులకు 2019లో ఇల్లు కేటాయించి ఇప్పటివరకు కూడా లబ్ధి దారులకు కేటాయించకపోవడం వలన వారందరూ బాడుగ ఇండ్లలో అద్దెలు కట్టలేక చాలా ఇబ్బందులు పడుతున్నామని ఈ విషయం సంబంధిత అధికారులకు ఎన్నిసార్లు తెలిపిన దున్నపోతుపై వర్షం కురిసినట్లే ఉంది కానీ లబ్ధిదారులకుఇండ్లను కేటాయించడంలేదు..ఆ విషయం మున్సిపల్ అధికారులకు తెలిపితే ఇండ్లలో ఉన్న చిన్న చిన్న పనులను పెండింగ్లో ఉన్నాయని అవి లబ్ధిదారులే డబ్బులు వెచ్చించి రిపేర్లు చేయించుకొని చేరాలని ఉచిత సలహా ఇవ్వడం ఎంతవరకు సమంజసమని అలానే ఇప్పటివరకు కాంట్రాక్టర్లకు ఎందుకు బిల్లులుపే చేయలేదు అర్థం కావడం లేదని ఇకనైనా అసంపూర్తిగా ఉన్న టెట్కో ఇళ్లన్నీ పూర్తి చేసి లబ్ధిదారులకు ఇవ్వకపోతే పెద్ద ఎత్తున ఉద్యమాలు చేయక తప్పదు అన్నారు.ఈ టీట్కో ఇళ్ళలో అందరూ కూడా ఎస్సీ, ఎస్టీ బీసీ ముస్లిం మైనార్టీ సామాజిక వర్గ ప్రజలేనన్నారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంక్షేమ సంఘం రాష్ట్ర కన్వీనర్ బిఎల్ శేఖర్, సల్మా,వెంకట రమణమ్మ,పున్నమ్మ,పద్మ, పాల్గొన్నారు.

దళిత విద్యార్థి జేమ్స్‌పై దాడికి వైఎస్ఆర్సిపి యువజన విద్యార్థి ఖండన

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు:తీవ్రంగా గాయపడి నెల్లూరు షైన్ హాస్పిటల్లో చికిత్స పొందుతున్న తిరుపతికి చెందిన దళిత విద్యార్థి జేమ్స్ ను జిల్లాయువజన విభాగం అధ్యక్షులు ఊటుకూరునాగార్జున, విద్యార్థి విభాగంజిల్లాఅధ్యక్షులుఆశ్రిత్రెడ్డిపరామర్శించారు.అనంతరం నెల్లూరు విఆర్సి సెంటర్‌లో అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళి అర్పించి జేమ్స్‌పై దాడినివ్యతిరేకిస్తూ నిరసనతెలియజేశారు.కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచిప్రజలకు రక్షణ లేకుండా పోయిందని వైఎస్ఆర్సిపి జిల్లా యువజన విభాగం అధ్యక్షులు ఊటుకూరు నాగార్జున, జిల్లా విద్యార్థి విభాగం అధ్యక్షులు ఆశ్రిత రెడ్డి లు అన్నారు. జేమ్స్ పై దాడిని వైసీపీ తీవ్రంగా ఖండిస్తుందన్నారు.అత్యంత పాశవికంగా దళిత విద్యార్థి జేమ్స్‌పై దాడి జరిగిందని ఇది ఒక అమానుష చర్య అన్నారు. దాడుల సంస్కృతి మంచిది కాదనిభవిష్యత్తులో ఇలాంటి దాడులు జరగకుండా ప్రజలకు ప్రభుత్వం భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. కూటమి ప్రభుత్వ 11 నెలల పాలనలో ప్రజలపై దాడులు దౌర్జన్యాలే తప్పఅభివృద్ధి,సంక్షేమంశూన్యం..అన్నారు ఎప్పుడు ఎవరి మీద ఏ పక్క నుంచి దాడి జరుగుతుందా అన్నఅభద్రతాభావంలో ప్రజలుభయభ్రాంతులకు గురవుతున్నారని తెలిపారు.ఇలాంటి దాడులు పునరావృతమైతే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రజల పక్షాన నిలిచి ఉద్యమ బాట పడుతుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ యువజన, విద్యార్థి విభాగం నాయకులు పాల్గొన్నారు.

కానిస్టేబుల్‌కు సన్మానం

విశాలాంధ్ర-ఉదయగిరి : స్థానిక పోలీస్ స్టేషన్‌లో కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తు బదిలీపై వెళుతున్న పామూరు సుబ్బయ్యను ఎస్ఐలు కర్నాటి ఇంద్రసేనారెడ్డి,ఆళ్ల శీనయ్య ఘనంగా సోమవారం సన్మానం చేసి వీడ్కోలు తెలిపారు. స్థానిక పోలీస్ స్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్న పామూరు సుబ్బయ్య బదిలీపై నెల్లూరు మూడవ పట్టణ పోలీస్ స్టేషన్‌కు వెళ్లారు.అనంతరం తోటి సిబ్బంది శాలవా పూలమాలతో ఘనంగా సత్కరించి స్వీట్లు పంచి పెట్టారు. ఈ కార్యక్రమంలో కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

కందుకూరు శ్రీశైలం బస్సును ప్రారంభించిన ఎమ్మెల్యే ఇంటూరి

విశాలాంధ్ర-కందుకూరు:కందుకూరు శ్రీశైలం బస్సును శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు సోమవారం కందుకూరు డిపోలో జెండా ఊపి, బస్సును తాను స్వయంగా నడిపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కందుకూరు నుంచి శ్రీశైలం వెళ్లే భక్తులకు ఇవి మంచి అవకాశం అని అన్నారు. ఈ అవకాశాన్ని కందుకూరు ప్రజలు వినియోగించుకోవాలని సూచించారు. డిపో మేనేజర్, డిపో ఇంజనీర్ రాజ్యలక్ష్మి, ఆర్టీసీ సిబ్బంది ఎమ్మెల్యేను ఘనంగా సన్మానించారు. ఈ బస్సు ప్రతిరోజు ఉదయం 4.30లకు కందుకూరు డిపో నుంచి బయలుదేరి మధ్యాహ్నం 12 గంటలకు శ్రీశైలం చేరుతుందని తెలిపారు. మరలా మధ్యాహ్నం ఒంటిగంట నుండి శ్రీశైలం నుంచి బయలుదేరి కందుకూరుకు వస్తుందని ఆర్టీసీ డిపో మేనేజర్ ప్రయాణికులకు తెలిపారు. ఆర్టీసీ డిపోలో కొన్ని సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకొని వచ్చారు. వాటిని పరిష్కరిస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు.

ఆత్మకూరు మార్కెట్ యార్డ్ చైర్మన్‌గా ఆరికట్ల

విశాలాంధ్ర-మర్రిపాడు : ఆత్మకూరు మార్కెట్ యార్డ్ చైర్మన్‌గా మర్రిపాడు మండల టీడీపీ అధ్యక్షులు ఆరికట్ల జనార్ధన్ నాయుడు ఎన్నికయ్యారు.ఈ సందర్భంగా సోమవారం మర్రిపాడులోని ఆయన ఇంటిముందు టీడీపీ శ్రేణులు బాణాసంచాకాల్చి సంబరాలు జరుపుకున్నారు.తెలుగుదేశం పార్టీకి అహర్నిశలు శ్రమించి పదవులు ఉన్నా, లేకున్నా పార్టీని కనిపెట్టుకొని పార్టీ బలోపేతం కోసం పాటుపడిన జనార్ధన్ నాయుడుకి తెలుగుదేశం పార్టీ సముచిత స్థానం కల్పించిందని టీడీపీ కార్యకర్తలు, అభిమానులు అభిప్రాయవ్యక్తం చేశారు. రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డికి సహకరించిన అందరికి ఆరికట్ల జనార్దన్ నాయుడు ధన్యవాధాలు తెలిపారు.

నెల్లూరులో ఈఏపీ సెట్ పరీక్షలు

విశాలాంధ్ర బ్యూరోనెల్లూరు: నెల్లూరు నగరంలో సోమవారం ఈఏపీ సెట్ పరీక్షలు ప్రారంభం అయ్యాయి. నగరు శివారు పొట్టేపాలెం అయాన్ డిజిటల్ సెంటర్‌లో వర్షం కురుస్తున్నప్పటికీ విద్యార్థులు పరీక్షకు హాజరయ్యారు. నగరంలో సోమవారం కురిసిన వర్షం కారణంగా రహదారులపై నీరు చేరడంతో వాహనదారులు ఇబ్బందులు పడ్డారు.

వైసిపి హయాంలో మూతపడ్డ హాస్టల్.!

విశాలాంధ్ర-ముత్తుకూరు :సర్వేపల్లి గ్రామంలో జడ్పీ హైస్కూల్‌కు పక్కనే ఉన్న ప్రభుత్వ బాలుర ఎస్సీ హాస్టల్, గత వైసిపి ప్రభుత్వం హయాంలో కనీస వసతులు లేక పోవడంతో ఈ హాస్టల్ మరమూర్తులకు లోన్ అయినందున గత ప్రభుత్వం హయాంలో ఈ హాస్టల్ను మూసివేశారని జనసేన సర్వేపల్లి నియోజకవర్గం సమన్వయకర్త బొబ్బేపల్లి సురేష్ నాయుడు తెలిపారు. సోమవారం నియోజకవర్గ కేంద్రమైన సర్వేపల్లి గ్రామంలో ఉన్న ఎస్సీ బాలుర హాస్టల్ ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ హాస్టల్‌లో చుట్టుపక్కల గ్రామాలలో ఉన్నటువంటి పేద ఎస్సీ పిల్లలుఈ హాస్టల్లో ఉండి చదువుకునేవాళ్లు అని తెలిపారు.గత ఐదేళ్లు వైసిపి పాలనలో ఈ హాస్టల్ గురించి పట్టించుకోవడం గాని, హాస్టల్ కి కావాల్సినటువంటి సదుపాయాలు ఏర్పాటు చేయడం గానీ ,పిల్లలు ఎందుకు హాస్టల్లో ఉండలేక పోతున్నారని అడిగి తెలుసుకోవడం గానీ, ఈ హాస్టల్లో ఉండి చదువుకునే పిల్లలకి రక్షణ కల్పించడం కానీ, చేసినటువంటి దాఖలు మాజీ శాసనసభ్యులు మాజీ మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డి చేయకపోవడం విచారకరమన్నారు. గత ఐదేళ్లు ప్రజల సొమ్ముతో నిర్మించి పేద బిడ్డలు చదువుకోవడానికి వచ్చిన వాళ్ళకి నిలయంగా ఉండే ఈ హాస్టల్‌ను పరిశీలించడం గాని, మాట్లాడడం గాని, చేసినటువంటి దాఖలు జరగలేదన్నారు.సొంత భవనం లేకుండా బాడుగ భవనంలో ఎస్సీ హాస్టల్ నడిపేటప్పుడు వందల మంది ఎస్సీ పిల్లలు హాస్టల్లో ఉండి చదువుకొని ఎంతోమంది ప్రయోజకులు అయినటువంటి పరిస్థితులు ఎన్నో మనం చూడడం జరిగిందన్నారు. ఎంతోమంది ప్రభుత్వం అధికారులు కూడా అయిన వాళ్ళు ఉన్నారని తెలిపారు.వైసిపి పాలనలో ఎస్సీ, ఎస్టీ హాస్టల్ ని చిన్నచూపు చూడడం వలన ప్రభుత్వ పాఠశాలలను చిన్నచూపు చూడడంతో ప్రభుత్వ పాఠశాలలుచిన్నభిన్నమైపోయినటువంటి పరిస్థితులు మనం గమనించడం జరిగిందన్నారు. 8 గదులున్నటువంటి ఈ భవనం శిథిలావస్థకి చేరుకోవడంతో కొంతమంది ఆకతాయిలు ఈ భవనాన్ని మందుబాబులకు,పేకా టడే స్థావరంగా వినియోగించుకుం టున్నారన్నారు. కాబట్టే కూటమిలో భాగంగా ప్రభుత్వ యంత్రాంగం జిల్లా కలెక్టర్ ప్రతి ఒక్కరు కూడా భవనాన్ని పరిశీలించి ఈ భవనం జూనియర్ కాలేజీగా గాని, ప్రభుత్వ వైద్యశాల గాని,ప్రభుత్వ కార్యాలయంగా గాని, వినియోగించే విధంగా చర్యలు చేపట్టాలని కోరుతూ ఈ విషయాన్ని సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి దృష్టికి కూడా తీసుకువెళ్లి ఈ భవనం ప్రభుత్వానికి ఉపయోగపడే విధంగా ప్రభుత్వ ధనం వృధా కాకుండా చేస్తామని తెలిపారు. ఇటువంటి భవనాలు ఈ నియోజకవర్గంలో ఎక్కడెక్కడ ఉన్నాయో చూసి వాటన్నిటిని కూడా ప్రభుత్వ కార్యాలయాలకు వినియోగించే విధంగా చర్యలు చేపడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక జనసేన నాయకులు పై మల్లికార్జున్, మండల కార్యదర్శి సందూరి శ్రీహరి, సుబ్రహ్మణ్యం ,ముత్తుకూరు మండల సీనియర్ నాయకులు రహీం, అశోక్ ,మస్తాన్, చిన్న, రహమాన్, తదితరులు పాల్గొన్నారు.